Coromandel
FUTURE POSITIVE

Coromandel International Limited
'Coromandel House', 1-2-10, Sardar Patel Road,
Secunderabad - 500 003, Telangana, India.
Tel: 91-40-2784 2034 / 2784 7212 Fax: 91-40-2784 4117
E-mail: mail@coromandel.murugappa.com
CIN: L24120TG1961PLC000892
Website: www.coromandel.biz

April 12, 2017

National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor, Plot No.C/1,
G Block, Bandra-Kurla Complex, Bandra (E)
Mumbai - 400 051

BSE Limited
P J Towers, Dalal Street,
Fort, Mumbai – 400 001.

Dear Sirs,

Scrip Code: COROMANDEL/506395

Sub: Disclosure under Regulation 30 of the SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulation, 2015

With the reference to captioned subject matter, we enclose a copy of the Notice published in the newspapers, in connection with transfer of shares to the Investor Education and Protection Fund (IEPF), pursuant to the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Amendment Rules, 2017.

We request you to take the same on your record and acknowledge the receipt of the same.

Thanking you,

Yours faithfully,
For Coromandel International Limited

P Varadarajan
Company Secretary

Adding capital to banks is not last step: Jaitley

PRESS TRUST OF INDIA
New Delhi, 11 April

Mission Indradhanush to infuse capital in public sector banks is not the last step as far as their recapitalisation is concerned, Union Finance Minister Arun Jaitley said on Tuesday, asserting the government was fully supporting them.

Replying to questions on concerns by Opposition over growing non-performing loans (NPLs) in these banks, he said the government was making all efforts to ensure the health of the banking sector improves and the banks are repaid.

He said the NPL problem related to some big accounts, which are not unduly large in numerical terms, and people have to realise that banks have to be paid back.

"There are 20 to 30 large accounts where people have to realise that banks have to be repaid. If the current promoters are not in a position to repay, then they have to develop alternate corporate strategies so the companies pay back," he said.

"The Indradhanush plan, which envisions ₹70,000 crore being given from the central Budget, is not the last step as far as recapitalisation is concerned," he said.



President Pranab Mukherjee, Vice-President Hamid Ansari, and Union Finance Minister Arun Jaitley attend a reception at CBI House in New Delhi on Tuesday. PTI

Banks cutting rates, says FM

PRESS TRUST OF INDIA
New Delhi, 11 April

Banks have been cutting rates in recent times as they want to use liquidity available with them, Union Finance Minister Arun Jaitley on Tuesday said in the Rajya Sabha as some parties, including ruling National Democratic Alliance, said note ban did not have positive impact on loan growth. Shiv Sena member Sanjay Raut said it was claimed that note ban would have positive effects on loan growth but that did not seem happening while there were concerns on banks cutting down staff.

Centre to buy 100,000 tonnes potato from UP farmers

The Centre on Tuesday decided to purchase 100,000 tonnes of potatoes from Uttar Pradesh (UP) farmers in 2016-17 season at ₹4,870 per tonne to arrest the sharp fall in prices.

According to a statement on Tuesday, the government will give an extra ₹1,217.6 per tonne or an actual sum, whichever is less for overhead expenses, such as transportation charges, mandi tax, and godown charges.

A decision to procure potato in UP under market intervention scheme (MIS) has been approved by the Union agriculture ministry. The MIS will be implemented by the state agency, the statement added. Potato rates in UP, the leading producer, have crashed in the wake of bumper crop.

Going by trade data, the wholesale prices have fallen below ₹4 per kg now as against ₹10-12 per kg a year ago.

Earlier, the state had decided to purchase a record eight million tonnes of wheat from farmers in 2017-18 crop marketing year. — AGENCIES, New Delhi

RBI releases draft norm on tri-party repo

BS REPORTER ■ Mumbai

The Reserve Bank of India (RBI) on Tuesday released draft guidelines on tri-party repo, in which a third party enters into a repo transaction between two parties, offering services like collateral selection, payment and settlement, custody and management. Repo means borrowing from one bank by another bank.

Rights Bill for HIV patients okayed by Parliament

PTI ■ New Delhi

Parliament on Tuesday gave its nod to a Bill to ensure equal rights to the people affected by HIV and AIDS in getting treatment, admissions in educational institutions and jobs.

CBI initiates enquiry against Delhi minister

PTI ■ New Delhi

In more trouble for Arvind Kejriwal government, the Central Bureau of Investigation has initiated a preliminary enquiry against Delhi health minister Satyendar Jain over allegations of money laundering against him. It is said that Jain was involved in laundering of ₹4.63 crore while being a public servant during 2015-16 through Prayas Info Solutions, Akinchan Developers, and Managalyatan Projects, CBI sources said.

283 people with assets of over ₹200 crore

PTI ■ New Delhi

Continuing the upward trend, the number of people showing assets exceeding ₹200 crore increased to 283 in the country during the last financial year. The number was 195 in 2015-16, Rajya Sabha was told.

UC News: Growing rapidly in India, Indonesia

PTI ■ New Delhi

Alibaba Group firm UCWeb on Tuesday said it is growing rapidly in India and Indonesia with its new product UC News getting 100 million article views daily. "With 100 million daily article views, UC News has rapidly grown in India and Indonesia market since its launch in June 2016. UCWeb is augmenting its focus on digital content aggregation and distribution in the world's second largest internet market, India," UCWeb said in a statement.

Australia Bank pares stake in IDFC to 6.98%

PTI ■ New Delhi

Commonwealth Bank of Australia has reduced its stake in IDFC Ltd to below seven per cent by selling shares held through its asset management divisions in the infrastructure finance company. It held 8.17 per cent shares in IDFC Ltd previously. Following the stake sale, the holding by Commonwealth Bank of Australia has now come down to 6.98 per cent.

SC: Relief on exchanging notes, if at all, for all

PTI ■ New Delhi

The Supreme Court on Tuesday said if it decides to grant relief for extension of the window for exchanging scrapped notes, it will be not in individual cases but for the general public.

Torrent to buy certain generics from Novartis

PTI ■ New Delhi

Drug firm Torrent Pharmaceuticals on Tuesday said it has entered into pacts with Swiss pharma major Novartis AG to acquire certain generic drugs.

India to initiate open-trade talks with Georgia

SUBHAYAN CHAKRABORTY
New Delhi, 11 April

India and Georgia on Tuesday decided to initiate talks on a free-trade agreement (FTA).

Commerce and industry minister Nirmala Sitharaman signed a joint statement to start a feasibility study on a potential FTA.

Upon the completion of a joint feasibility study, the two nations may proceed to negotiate on the FTA.

This comes a day after visiting Australian prime minister Malcolm Turnbull pitched for early round of talks on the proposed comprehensive economic cooperation agreement (CECA).

At the crossroads of Western Asia and Eastern Europe, Georgia is part of the southern Caucasus region. With the nation bordering Azerbaijan and Russia, the countries through which the ambitious International North South Transport Corridor (INSTC) runs, movement of shipments may become smoother, a Delhi-based trade expert said.

Already operational, the corridor includes railways, road, and ship linkages connecting Iran's southern port Bandar Abbas to the Russian port city of Astrakhan over a 3,200-km distance.

While India has a positive trade balance with Georgia, trade remains low. During the April-February period of 2016-17, exports to Georgia stood at $83 million while imports from the nation were $28 million.

పోలవరంపై కేంద్రం మడతపేచీ

• నిధుల కేటాయింపుపై ఏపీకి షాక్ • కేంద్ర ప్రకటనతో రైతుల్లో కలవరం • 100 శాతం నిధులు కేటాయింపు అనుమానమే! • 2019 పోలవరం పూర్తి చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం

కృష్ణా బ్యూరో, కెఎన్ఎన్: నవ్యాంధ్ర జీవనాడి పోలవరంపై మరోసారి కేంద్రం తన వైఖరి స్పష్టం చేసి రాష్ట్రప్రభుత్వానికి షాక్ ఇచ్చింది. పోలవరం నిర్మాణానికి సంబంధించి 2014, ఏప్రిల్‌లో కేంద్రానికి పంపిన అంచనా వ్యయాన్నే పరిగణనలోకి తీసుకుంటామని,అంచనా వ్యయం పెరిగితే కేంద్రం దాన్ని భరించలేదని, ఆ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి ఉమా భారతి రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపి కె.వి.పి.రామ చంద్రర రావు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు కేంద్రం పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా, తామే నిర్మిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. తొలుత విభజన చట్టం ప్రకారం జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించిన పోలవరం నిర్మాణానికి నూరు శాతం నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రివర్గం గత నెలలో తీర్మానించింది. అయితే ఇక్కడే కేంద్రం మెలికపెట్టింది. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందన్న ఆశతో ఉన్న రైతాంగాన్ని ఈ ప్రకటనతో కేంద్రం కలవరానికి గురిచేసింది. కేంద్ర పెట్టిన మెలికపై అధికార, విపక్షాలు ఉమ్మడిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చినట్లయితే రైతాంగం తీవ్రం నష్టపోతుందని రైతు సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. 2014 నాటి అంచనాల మేరకు నిధులు ఇస్తామని చెప్పినా తెలుగుదేశం సరైన రీతిలో స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాజెక్టు పర్యవేక్షణ మినహా పూర్తి బాధ్యతలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు అథారిటీ చేతుల్లో పెట్టింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సేద్యపు నీటి విభాగానికి సంబంధించి 2014 ఏప్రిల్ 1వ తేదీ నాటి నిర్మాణ వ్యయ అంచనాల ప్రకారం నూటికి నూరు శాతం నిధులు సమకూర్చేందుకు కేంద్రం నిర్ణయించింది. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా 2014 నాటి అంచనాల మేరకు నూరు శాతం నిధులు ఇస్తామని మంత్రివర్గం తీర్మానించిన సమయంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం సాగింది. పోలవరం ప్రాజెక్టు విభజన చట్టంలోనే జాతీయ ప్రాజెక్టు గుర్తించారని, తిరిగి చట్టబద్ధత కల్పించా



ల్సిన అవసరం ఏమిటంటూ విపక్షాలు ప్రశ్నించాయి. తెలుగుదేశం నేతలు మాత్రం కేంద్రం చట్ట బద్ధతపై హర్షం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై దోబుచులాడుతున్న విషయం అవగతమవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రాజెక్టు అంచనాలో రూ.14 వేల కోట్లు మాత్రమే కేంద్రం రాష్ట్రానికి చెల్లించనుంది. కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించిన ప్రకారం చూస్తే సుమా రు రూ.5 వేల కోట్లు మాత్రమే పోలవరం నిర్మాణానికి ఇవ్వనున్నట్లు స్పష్టమవు తుంది. అయితే రాష్ట్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయ అంచనాలను పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా 2019 నాటికి రూ.32వేల కోట్లు అవుతుందని కేంద్రానికి నివేదిక పంపింది. ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లు, అధికారులతో మాట్లాడుతూ పనులు వేగంగా జరిగేలా చర్యలు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందించనట్లయితే ఆర్థిక కష్టాలలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న సమయానికి ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో పాటు వ్యయాన్ని భరించడం కూడా కష్టసాధ్యమవుతోంది. మరోవైపు పట్టిసీమపై కేంద్రం మొదటి నుంచి రాష్ట్రవాదనకు భిన్నంగానే వ్యవహరిస్తోంది. పట్టిసీమ పోలవరంలో అంతర్భాగమని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంటే కేంద్రం దీనికి పోలవరానికి సంబంధం లేదని చెప్పడమే కాకుండా కాగ్ తన నివేదికలో ప్రతికూల వ్యాఖ్యలు చేసింది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన రైతాంగంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కలవరానికి గురిచేసిదనడంలో ఎలాంటి సందేహంలేదు.

ముగాల మృతికి చంద్రబాబు సంతాపం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఖమ్మం జిల్లా యల్లందు మండల పార్టీ అధ్యక్షుల ముగాల ఆశాలు మృతిపట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలంగాణ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎల్. రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి తదితరులు కూడా తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

రాళ్లజనగాంలో మధుకర్ అంత్యక్రియలు

యాదగిరిగుట్ట(రూరల్), కెఎన్ఎన్ : అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవాస భారతీయుడు గూడూరు మధుకర్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని ఆయన స్వగ్రామం రాళ్లజనగాంలో అశ్రునయనాల మధ్య జరిగాయి. తండ్రి గూడూరు బాల్‌రెడ్డి తన కుమారుడి మృతదేహానికి తలకొరివి పెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మధుకర్‌రెడ్డి తండ్రి బాల్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా తన కోడలు స్వాతి వేధింపులు భరించలేకపోయాడని, వ్యవసాయ కుటుంబానికి చెందిన రైతుగా తన కుమారుడిని ఎంతో కష్టపడి బాగా చదివించానని, తన కుమారుడికి జరిగిన అన్యాయం ఎవరికి జరగకూడదని విలపిస్తూ చెప్పారు. అమెరికాలో సంఘటన జరిగిన తర్వాత అక్కడ తమ బంధువులు ఇంటికి వెళ్లగా నాలుగు నెలల క్రితమే తన భర్త నుంచి విడాకులు కోరినట్లు కోడలు తెలిపిందని, తన కుమారుడిది ఆత్మహత్య కాదు, హత్యగా భావిస్తున్నామని, అనేక అనుమానాలు పొడచూపుతున్నాయని బాల్‌రెడ్డి అన్నారు. భర్త చనిపోతే భార్యగా తన కోడలు ఈ అంత్యక్రియలకు ఎందుకురాలేదని బాల్‌రెడ్డి ప్రశ్నించారు. అంత్యక్రియల్లో కాంగ్రెస్ నేత గూడూరు నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ తొడిమె రవీందర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

బోధనానుభవం లేని ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యా విభాగం ద్వారా విద్యార్హత ఉండి బోధనానుభవం లేని ఉపాధ్యాయులకు సీనియర్ అధ్యాపకులచే శిక్షణ ఇవ్వనున్నట్లు నారా బ్రాహ్మణీ తెలిపారు. ఈ శిక్షణ హైదరాబాద్‌లోని గండిపేట్ ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో రెండు వారల పాటు ఇస్తామన్నారు. ఇందుకోసం ఎంపికైన 50 మందికి (25 మంది స్త్రీలు, 25 మంది పురుషులు) ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఎన్టీఆర్ విద్యాసంస్థలతో సహ వివిధ విద్యాసంస్థలలో ఉద్యోగం సంపాదించుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈమెయిల్‌కు వారి బయోడేటాను ఈ నెల20వ తేదీలోగా పంపించాల్సి ఉంటుందన్నారు. ప్రిన్సిపల్-ఎంఎస్‌హెచ్‌వైడి ఎట్ది రేటాఫ్ ఎన్టీఆర్‌ట్రస్ట్ వోఆర్‌జి ఇతర వివరాలకు 8885553475,991234941,9248444919 ఫోన్‌నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

16న బషీర్‌బాగ్‌లో రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం సమావేశం

ఈనెల 16న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

అవినీతిపై మెసేజ్ చేస్తే అరగంటలో జవాబు

• ఫిర్యాదుల వివరాలు గోప్యంగా ఉంచుతాం • నూకాంబికా అమ్మవారికి బంగారు కిరీటం సమర్పణ • బ్రిక్స్ సమావేశంలో ముఖ్యమంత్రి దిశ, నిర్దేశం

విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో: రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేకుండా మంచి పరిపాలన సాగిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు తెలిపారు. అవినీతి రహిత పరిపాలనే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అవినీతికి సంబంధించి ఎవరు ఎక్కడ నుంచి మెసేజ్ చేసినా అరగంటలో వారికి జవాబు అందుతుందన్నారు. ఇదే సమయం లో ఫిర్యాదు దారుడి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతామన్నారు. అమరావతి కేంద్రంగా పరి పాలన సాగిస్తున్న తమ ప్రభుత్వం అవినీతి మరకలకు దూరంగా ఉండాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. మంగళవారం విశాఖ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు సుడిగాలి పర్యటన జరిపారు. ఢిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న బాబు అక్కడ నుంచి ఎడతెరిపి లేకుండా వరుస కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎక్కడికక్కడ సందర్భాన్ని బట్టి కీలక ప్రసంగాలు చేశారు. అమరావతిలో కూచిపూడి అకాడమి ఏర్పాటు చేస్తామని, కూచిపూడి శిక్షణకు వందకోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి వివరించారు. గిన్నీస్ రికార్డు నృత్యానికి శ్రీకారం చుడతామన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. 125వ జయంతిని పురస్కరించుకొని ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించామన్నారు. ఆ తరువాత బ్రిక్స్ దేశాల సదస్సులో ఆయా దేశాలకు చెందిన ప్రతినిదులనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. తదుపరి ఏయూలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని బిసిల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. బిసిలకు రాజ్యాదికారం కల్పించాలన్నదే లక్ష్యంగా తమ క్యాబినెట్‌లో ఆయా వర్గాలకు చెందిన 8 మందికి కీలకశాఖలు కేటాయించామన్నారు.

నగరంలో మూడు కార్యక్రమాలకు హాజరైన ముఖ్యమంత్రి భోజనం అనంతరం అనకాపల్లి బయలుదేరి వెళ్లారు. తొలుత అక్కడ పేరుగాంచిన నూకాంబిక అమ్మవారికి బంగారు కిరీటాన్ని సమర్పించారు. త్వరలో ప్రభుత్వం తరుపున రూ.5 కోట్లు నిదులు కేటాయిస్తా మని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆ తరువాత 150 పడకల మెటర్నటి ఆసుపత్రిని ప్రారంభి పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

మహిళా కాంగ్రెస్ సదస్సులో నేరెళ్ల శారద

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలను జాతీయ అధ్యక్షురాలు శోభా ఓజాకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద వివరించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన మహిళా కౌన్సిల్ సదస్సుకు ఆమె హాజరయ్యారు. సదస్సులో రాష్ట్ర ఇం చార్జి కమల్ తాయి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళా కాం గ్రెస్ చేపడుతున్న కార్య క్రమాలపై జాతీయ నాయకత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించ డంలో మహిళా కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని ఓజా సూచించారు.

దేశం గర్వించదగ్గ స్థాయిలో వరంగల్ టెక్స్‌టైల్ పార్క్

లక్షా 60 వేల మందికి ఉద్యోగ ఉపాధి - 1200 ఎకరాల సేకరణ- రాష్ట్ర చేనేత జౌళిశాఖ కమిషనర్

వరంగల్, కెఎన్ఎన్ బ్యూరో : దేశం గర్వించదగ్గ స్థాయిలో టెక్స్‌టైల్ పార్క్‌కు గుర్తింపు వచ్చేలా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ డైరెక్టర్ శైలజా రామయ్యర్ తెలిపారు. మంగళవారం ఆమె రూరల్ జిల్లా, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి గీసుకొండలోని టెక్స్‌టైల్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా లక్ష అరవై వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి కావస్తోందని, రెండు, మూడు నెలల్లో కట్టడాలు మొదలయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1200 ఎకరాల స్థలాన్ని సేకరిస్తున్నారని మరికొంత స్థలాన్ని సేకరించనున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసేవిధంగా కృషిచేస్తుందన్నారు.



టెక్స్ టైల్ పార్క్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న చేనేత, జౌళిశాఖ కమిషనర్

ఇందుకు టీఎస్ఐఐసీ మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో ఫైబర్ నుంచి ఫ్యాబ్రిక్ వరకు అన్ని ఇక్కడే చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొదిస్తున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి ఉత్పత్తి ఎక్కువగా ఉందని పత్తితో పాటు ఇతర ఫైబర్ ప్రాసెసింగ్, జిన్నింగ్, ప్రాసెసింగ్, అప్పారెల్ మేకింగ్ వరకు అన్ని ఇక్కడే చేపట్టే విధంగా ఇంటిగ్రెటెడ్ పార్క్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. అదేవిధంగా సెంట్రలైజ్డ్ అఫ్లూన్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ కూడా టెక్స్ టైల్ పార్క్‌లో ఏర్పాటు చేయనున్నామని, అదే విధంగా విద్యుత్, నీటి, రోడ్ల సౌకర్యం ప్రభుత్వ కల్పించనుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం టెక్స్ టైల్ పాలసీపై దృష్టి సారించిందన్నారు. విద్యుత్, క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ సబ్సిడీలపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని రవాణా సబ్సిడీపై కూడా ప్రభుత్వ పరిశీలిస్తోందన్నారు. వ్యవసాయం తర్వాత టెక్స్‌టైల్ రంగంలోనే పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తోందన్నారు. సిరిసిల్లా, మహబూబ్‌నగర్, నల్లగొండలోని పవర్ లూమ్స్ ఉన్నాయని వాటినన్నింటిని టెక్స్‌టైల్ పార్క్‌కు అనుసంధానం చేయనున్నామని ముడి సరుకు ఇక్కడ నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్క్‌కు ఇప్పటి వరకు మొదటి దశగా సుమారు 1100 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని అన్నారు. రైతులను ఒప్పించి వారి సమ్మతితో భూసేకరణ చేపట్టామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి వారం టెక్స్‌టైల్ పురోగతిపై సమీక్షిస్తూ ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నామన్నారు. ప్రస్తుత డీపీఆర్ రూపొందిస్తు న్నామన్నారు. భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని, రెండవ దశ భూసేకరణ చేపట్టనున్నామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ జౌళి శాఖ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాఖ రైల్వేజోన్‌పై హైకోర్టులో వ్యాజ్యం

హైదరాబాద్, కెఎన్ఎన్: విశాఖ కేంద్రంగా రాష్ట్రంలో ప్రత్యేక రైల్వేక జోన్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర రైల్వేమంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం.. వేసవి సెలవుల అనంతరం విచారణ చేపడతామని తెలిపింది. రాష్ట్ర విభజన జరిగి రెండున్నరేళ్లు గడిచినా.. ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదంటూ మాజీ మంత్రి కొణతల రామకృష్ణప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. రాష్ట్రంలో రైల్వే జోన్‌కు విశాఖ అన్ని విధాలుగా అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. కొణతల రామకృష్ణ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

దొడ్డిదారిన పౌరసరఫరాలశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు

ఆందోళనకు దిగిన ఓయూ విద్యార్థులు, నిరుద్యోగులు

హైదరాబాద్, కెఎన్ఎన్ : పౌరసరఫరా శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఉస్మానియా యూని వర్సిటీకి చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. దీతో నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఒక్కో పోస్టును రూ.2 లక్షల చొప్పున అమ్మేసుకున్నారని వారు ఆరోపిం చారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో ఓయూకు చెందిన విద్యార్థులతో పాటు నిరుద్యోగులు ఎంసీహెచ్‌ఆర్డీ వద్దకు చేరుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నోటిఫికేషన్ లేకుండా నక్షత్ర ఔట్ సోర్సింగ్ సంస్థ ద్వారా దొడ్డిదారిన నియామకాలు చేపట్టారని నిరుద్యోగులు ఆరోపించారు.

మాదాపూర్‌లో వ్యక్తి దారుణ హత్య

హైదరాబాద్, కెఎన్ఎన్: మాదాపూర్‌లో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మంగళవారం సాయంత్రం కొండాపూర్ చౌరస్తాలోగల ఖానామెట్ వెళ్లే రోడ్డులో అపర్ణ టవర్స్ పక్కన వ్యక్తి మృతదేహం పడిఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలిం చారు. కాగా, ఆ వ్యక్తి ఎవరు? హత్యకు గల కారణాలు వెల్లడి కావాల్సి ఉంది. అయితే ఆ వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.

ఏటీఎం కార్డులు మార్చే ముఠా పట్టివేత

హైదరాబాద్, కెఎన్ఎన్ : ఏటీఎం కార్డులు మార్చే ముఠాను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హర్యానా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి ఈ మోసాలకు పాల్పడుతున్నారు. సామాన్యుల కార్డులు తారుమారు చేసి నగదును ఈ ముఠా డ్రా చేస్తోంది. ఇప్పటికే ఈ ముఠా నకిరేకల్, నిర్మల్, కామారెడ్డి, వరంగల్, ఖమ్మం, నాగపూర్‌లో మోసాలకు పాల్పడింది. కాగా.. వీరి నసుంచి రూ.2.34 లక్షలు, క్రేటా కారు, ఏటీఎం కార్డులు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సమైక్యంగా ఉంటేనే ఆర్థికాభివృద్ధి

పూలే ఆశయాలను అందరూ పాటించాలి: మండలి చైర్మన్ స్వామిగౌడ్

సంగారెడ్డి, కెఎన్ఎన్ : అగ్రవర్ణాల వారు ఎవరికీ వ్యతిరేకం కాదని, వారిలో కూడా చాలామంది నిరుపేద కుటుంబపాల వారు ఉన్నారని రాష్ట్రశాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ పేర్కొన్నారు. వారి మనసుల్లో ఏమున్నా ఎవరు కూడా ఏనాడూ బీసీలను వ్యతిరేకించలేదని, అంతా కలిసి కట్టుగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగే అవకాశ ముంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జ్యోతిరావ్‌పూలే 191వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షత వహించగా స్వామిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలలో కూడా ఎంతో మంది ధనవంతులు ఉన్నారని, ఓసీలలో పేదవారు కూడా ఉన్నారని, అయినప్పటికీ ఉన్నవారు లేని వారికి మనమంతా ఒక్కటేనని చేయి చేయి కలిపి సహకరించినప్పుడే పేదరికం పారిపోతుందన్నారు.



ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సబ్సిడీలు ఇచ్చినా అవి అసలు నిరుపేదలకు అందటం లేదన్నారు.

యాదవులకు గొర్రెల పెంప కం కోసం సబ్సిడీ నిధులు, మత్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని అన్ని చెరువుల్లో లక్షలాది చేప పిల్లల ను ఉచితం గా వదలటం, కుల వృత్తుల వారిని ఆదుకొనేందు కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు లాంటి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావ్ కొనసాగించటం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు.

రుణమాఫీ నిధులు విడుదల

రూ. 4వేల కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం - రైతుల ఖాతాల్లో జమ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎన్నికల ముందు ఇచ్చిన ప్రధానమైన వాగ్దానాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చింది. లక్షలాది మంది బడుగు రైతుల రుణాలను రద్ధుచేసి మాట నిలబెట్టుకుంది. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో విజయం సాధించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టిన ఉద్యమనేత కె.చంద్రశేఖరరావు నాలుగు విడతలుగా రైతులను రుణ విముక్తుల్ని చేస్తామని ప్రకటించారు. ఆ మేరకు ఇప్పటివరకు మూడు విడతలుగా రూ.4,200 కోట్ల చొప్పున నిధులను విడుదల చేసిన ప్రభుత్వం, తాజాగా మంగళవారం తుది విడత నిధులు రూ.4వేల కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా జీవో 860 విడుదల చేశారు. 2017-18 వార్షిక బడ్జెట్ నుంచి ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆదేశాలిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ సహకార, గ్రామీణ, వాణిజ్య బ్యాంకుల ద్వారా అందిన నివేదికలను పరిశీలించిన మేరకు రూ.4వేల కోట్ల మొత్తానికి విడుదల ఉత్తర్వులు వెలువడ్డాయి. మొత్తం నాలుగు విడతల్లో రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.17వేల కోట్లను విడుదల చేసింది. తద్వారా 36 లక్షల మంది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. గత ఏడాది నవంబర్‌లో మూడో విడత రుణమాఫీ నిధులను విడుదల చేసిన ప్రభుత్వం ఈ ఏడాది ఐదు నెలల ముందుగానే నిధులను విడుదల చేసి మాట నిలుపుకుంది.

తక్షణమే ఖాతాల్లో జమచేయండి

విడుదల చేసిన రుణమాఫీ నిధులను ఈ పథకానికి అర్హులుగా గుర్తించిన రైతుల ఖాతాల్లో జమచేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మొత్తాన్ని అర్హులైన రైతు కుటుంబాలకు బట్వాడా చేసేందుకుగానూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.